క్లుప్తంగా

41,823 మందికి రైతు భరోసా

నరసన్నపేట: నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 41,823 మంది రైతులకు రైతు భరోసా నిధులు జమకానున్నాయని నరసన్నపేట వ్యవసాయ శాఖ ఏడీ రవీంద్రభారతి సోమవారం తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు సబంధించి రెండో విడత నిధులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం రిలీజ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కళ్లద్దాల పంపిణీ



విద్యార్థికి కళ్లద్దాలను అందజేస్తున్న వైద్యాధికారి శ్రీనాథ్

పోలాకి: డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోలాకి జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ చేసినట్లు వైద్యాధికారి శ్రీనాథ్ సోమవారం తెలిపారు. కంటి పరీక్షల అనంతరం పలు సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యుడు సాంబశివరావు పరీక్షలు చేపట్టారన్నారు. జగనన్న సురక్ష శిబిరాల్లో గుర్తించిన వారిలో మండలంలో 126 మంది విద్యార్థులకు కళ్లద్దాలు అందించాల్సి ఉండగా తొలిరోజు పోలాకిలో 17 మందికి పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడిగా త్రినాథరావు



పొందూరు: శ్రీకాకుళంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వీఆర్‌ఏ సంఘం ఎన్నికల్లో మండలంలోని రాపాక గ్రామానికి చెందిన వీఆర్‌ఏ టి.త్రినాథరావును ఆ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా త్రినాథరావు ఎంపిక కావడంతో తహసీల్దార్ ప్రసాదరావు, సిబ్బంది, మండల వీఆర్‌ఏ సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

పాతపట్నం: పాతపట్నం మినీస్టేడియం వద్ద ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్ టెన్నిస్‌లో పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు కె.వంశీ, టి.రుధికుమార్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కె.సుజాత తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను సోమవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యా బోధనపై ప్రత్యేక దృష్టి



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓలు

కొత్తూరు: విద్యా బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈఓలు శ్రీనివాసరావు, గోవింద్ అన్నారు. సోమవారం మండలంలోని గూనభద్ర పునరావాస కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో వార్షిక తనిఖీ చేపట్టారు. విద్యార్థుల సామర్థ్యాలు, విద్యా బోధన, మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహణను పరిశీలించారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రికార్డుల నిర్వాహణ, విద్యార్థులు, ఉపాధ్యాయల హాజరు పరిశీలించారు.

జీవిత ధ్రువపత్రాలు సమర్పించాలి



మాట్లాడుతున్న అంకం ధర్మారావు

పొందూరు: రాష్ట్ర ప్రభుత్వ పింఛన్‌దార్లు, కుటుంబ పింఛన్‌దార్లు జనవరి, ఫిబ్రవరి నెలల్లో మాత్రమే సీఎఫ్‌ఎంఎస్ బయోమెట్రిక్ ద్వారా జీవిత ధ్రువపత్రాలను సమర్పించాలని ప్రభుత్వ పింఛనుదార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకం ధర్మారావు కోరారు. సోమవారం స్థానిక నవతా గ్రంథాలయంలో నిర్వహించిన పొందూరు, జి.సిగడాం మండలాల పింఛన్‌దారుల సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 17న జరుగనున్న జాతీయ పింఛన్‌దారుల దినోత్సవం రోజు సీనియారిటీ ప్రాతిపదికన పది మంది పింఛన్‌దారులకు సన్మానం చేయనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలశాఖ ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సూర్యప్రకాశరావు, దండా సూరిబాబు, వాండ్రంగి దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

జనం మాటే.. సీఎం జగన్ బాట



నరసన్నపేట: పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- రాష్ట్రంలో ఆదర్శం పాలన
- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

నరసన్నపేట: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆదర్శవంతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన చేస్తున్నారని, జనం మాటే –మన జగనన్న బాట అని నరసన్నపేట ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సీఎం జగన్ చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి సోమవారానికి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా నరసన్నపేట పార్టీ కార్యాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులఅర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు ఉద్దేశించి మాట్లాడారు.

సీఎం జగన్ ప్రతి పేదవాడికీ అండగా నిలుస్తున్నారన్నారు. పాదయాత్రలో ఏం చూశారో.. ఏం విన్నారో వాటిని పూర్తిగా అమలు చేశారన్నారు. వివిధ సంక్షేమ పథకాల పేరున రూ.2.30 లక్షల వరకు పంపిణీ చేశారన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా మళ్లీ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ జోనల్ కమిటీ కన్వీనర్, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, పార్టీ నాయకులు చింతు రామారావు, పంగ బావాజీ నాయుడు, పొన్నాన దాలినాయుడు, రాజాపు అప్పన్న, జేసీఎస్ కన్వీనర్లు సురంగి నర్సింగరావు, ధర్మాన జగన్, నక్క తులసీరావు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఉకలాపు రవి, కణితి కృష్ణారావు, కనుసు సీతారాం, పార్టీ సీనియర్ నాయకులు గుప్త, వాన గోపి, పతివాడ గిరీశ్వరరావు, వాన గోవిందరావు, పి.సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగన్ ధ్యేయం

పాతపట్నం: ప్రజా సంక్షేమమే ధ్యేంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ప్రజా సంకల్పయాత్ర ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి కూడలిలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రాహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు ప్రజల్లో ఉండి కష్టపడిన జగన్‌మోహన్‌రెడ్డి నేడు సీఎంగా ప్రజల కోసం శ్రమిస్తున్నారన్నారు. సంకల్పయాత్ర ద్వారా పేదల కష్టాలు తెలుసుకున్న వ్యక్తి సీఎం జగన్ అని పేర్కొన్నారు. తండ్రి వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొర సావిత్రమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రదీప్, సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, ఏఎంసీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు అర్జునుడు, ఎం.చంద్రయ్య, తాతయ్య, కె.లక్ష్మీనారాయణ, పి.మోహన్, అప్పలరాజు, జోగారావు, జానకమ్మ, ప్రవీన్, శ్రీరాములు, పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



పాతపట్నం: ఆస్పత్రి కూడలి వద్ద కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

సామాజిక సాధికార బస్సు యాత్రకు ఏర్పాట్లు పూర్తి



ఆమదాలవలస: సభా స్థలాన్ని పరిశీలిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం, నాయకులు

- సభా స్థలాన్ని పరిశీలించిన స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు

ఆమదాలవలస: స్థానిక మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు ఏర్పాటు పూర్తి చేస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. ఈ మేరకు ఆమదాలవలస పట్టణంలోని కోర్టు ఎదురుగా ఏర్పాటు చేస్తున్న సభా స్థలాన్ని సతీమణి తమ్మినేని వాణీసీతారాం, కుమారుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి చిరంజీవినాగ్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత నాయకులపైనే ఉందన్నారు. ఈ యాత్ర విజయవంతం చేయాలని ప్రజలను, నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, పార్టీ పట్టణ యూత్ లీడర్ ముత్తా విజయ్, మాజీ కౌన్సిలర్ దుంపల చిరంజీవిరావు, పార్టీ నాయకులు వై.విశ్వనాథం, బి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలి

సరుబుజ్జిలి: ఆమదాలవలస పట్టణంలో మంగళవారం జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కిల్లి రమాదేవి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండలప రిషత్ కార్యాలయంలో వద్ద మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం పాటించి అన్ని వర్గాలకు సమన్యాయం చేశారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రం భవిష్యత్‌లో మరింత అగ్రగామిగా ఉండాలంటే సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు

ఆమదాలవలస: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సుయాత్ర మంగళవారం నిర్వహిస్తున్న సందర్భంగా ఆమదాలవలస పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ వై.కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని చంద్రయ్యపేట జంక్షన్ వద్ద మెయిన్ రోడ్ నుంచి బస్సు యాత్ర నిర్వహిస్తున్నందున సరుబుజ్జిలి, బూర్జ మండలం వైపు నుంచి వచ్చే వాహనాలను ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పార్కింగ్ చేయాలని తెలిపారు. శ్రీకాకుళం నుంచి వచ్చే వాహనాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. శ్రీకాకుళం నుంచి కొత్తూరు వెళ్లే బస్సులు, వాహనాలను వైఎస్సార్ జంక్షన్ నుంచి సెయింట్ అన్స్ స్కూల్ మీదుగా పార్వతీశంపేట వైపు మళ్లిస్తున్నామన్నారు. వాహనదారులంతా ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ప్రజలంతా బస్సు యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

విజయవంతం చేయాలని పిలుపు..

ఆమదాలవలస రూరల్: పట్టణంలో కోర్టు జంక్షన్ వద్ద మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు గురుగుబెల్లి చంద్రయ్య, మెట్ట వసంత పిలుపునిచ్చారు. మండలంలో బొబ్బిలిపేట గ్రామంలో సోమవారం పార్టీ కార్యక్రమాల గురించి తెలియజేసి, బస్సు యాత్ర విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

గిరిజనుల అభ్యున్నతికి కృషి

- స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస: చేపపిల్లలు పంపిణీ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



పాతపట్నం: చేరువులోకి చేప పిల్లలను విడిచిపెడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఆమదాలవలస: గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి సీతారాం అన్నారు. గిరిజన మత్స్యకారులకు ఆమదాలవలస స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం చేప పిల్లల పంపిణీ చేశారు. బూర్జ మండలానికి చెందిన గిరిజన మత్స్యకారులకు లక్ష ముప్పై తొమ్మిది వేల చేప పిల్లలు, సరుబుజ్జిలి మండలం గిరిజన మత్స్యకారులకు ఆరు వేల చేప పిల్లలను ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో అందజేశారు. ఏపీడీ పంచాది రాధ, ఎఫ్‌డీఓ సురేష్ కుమార్, సచివాలయ సిబ్బంది, ఎస్టీ మత్స్యకారులు పాల్గొన్నారు.

1,13,400 చేప పిల్లలు ఉచితంగా పంపిణీ

పాతపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ఆధ్వర్యంలో చేప పిల్లలను గిరిజనులకు ఉచితంగా అందజేస్తుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని పెద్దసున్నాపురం, రంకిణి, తెంబూరు తదితర గ్రామ గిరిజన, మత్స్యకారులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో సోమవారం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. మండలంలోని 8 గ్రామ పంచాయతీలకు 1,13,400 చేప పిల్లలను పంపిణీ చేశారు. చేప పిల్లలు పెద్దసున్నాపురం చేరువులో ఎమ్మెల్యే విడిచి పెట్టారు. మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ బెనియా విజయలక్ష్మి, సర్పంచ్‌లు బైదలాపురం సింహాచలం, బెనియా వెంకటరమణ, సవర ఆనంద్, సుదర్శన్, వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎకరాకు 31 బస్తాల దిగుబడి



పంట కోత ప్రయోగం చేస్తున్న అధికారులు, రైతులు

జలుమూరు: ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో వరి పంట సాగుచేస్తే ఎకరాకు 31 బస్తాల వరకు దిగుబడి వచ్చిందని మాస్టర్ ట్రినర్ టి.రమణ అన్నారు. యలమంచిలిలో సోమవారం పంట కోత ప్రయోగాలు చేపట్టారు. వరి రకం అమూల్య విత్తనం సాగు చేయడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల భూసారం పెరగడం, సూక్ష్మజీవులు సమృద్ధిగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. వీటితోపాటు భూమి తేమగా ఉండడం వల్ల తరువాత పంట సాగుకు అనుకూలంగా ఉంటుందన్నారు. సర్పంచ్ మెండ రవి కుమార్, యూనిట్ ఇన్‌చార్జి పి.మోహన్‌రావు, ఐసీఆర్‌సీ పట్ట అమరావతి పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు

ఎల్.ఎన్.పేట: మండలంలోని లక్ష్మీనర్సుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంఎస్‌ఓ, కరకవలస జెడ్పీ ఉన్నత పాఠశాల పీడీ యశోద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–14, అండర్–17 విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల నిర్వాహణలో తనతోపాటు పీడీలు కృష్ణవేణి, లక్ష్మణరావు తదితరులు పాల్గొంటారన్నారు.

159 మందికి వైద్య పరీక్షలు



వైద్య సేవలు అందజేస్తున్న వైద్యుడు శ్రీధర్

పాతపట్నం: మండలంలోని ఏ.ఎస్.కవిటి గ్రామ సచివాలయంలో బైదలాపురం పీహెచ్‌సీ వైద్యుడు ఐ.శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 159 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందజేశారు. గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు, బాలింతలతోపాటు మంచం పట్టిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, ఆశ వర్కలు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ రథ సారథి సీఎం జగన్

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- మెళియాపుట్టిలో గడపగడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలతో బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా లభించందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల కేంద్రంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించారు. మెళియాపుట్టి గ్రామస్తులకు సంక్షేమ పథకాల రూపంలో సుమారు రూ.12.8 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు బైపోతు ఉదయ్ కుమార్, మండల కన్వీనర్ పల్లి యోగి, సచివాలయాల కన్వీనర్ల ఇన్‌చార్జి జయమునిరావు, మండల ఉప కన్వీనర్లు శశిభూషణ్‌రావు, తేజారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, ఎంపీటీసీ పోలాకి జయంతి, పార్టీ నాయకులు తాళాబత్తుల ప్రసాదరావు, సవర సుభాష్, దుక్క బాలరాజు, అలికాన మాధవరావు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను గెలిపించుకుందాం

మెళియాపుట్టి: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్ రెడ్డికి అందరూ అండగా ఉండాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డిశాంతి అన్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో గృహసారథులు, కన్వీనర్లు, నాయకులు, గ్రామ వలంటీర్లతో వై వేపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి కావాలంటే 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం మండల కేంద్రంలోని కేఎస్ఎం ప్లాజాలో ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగనే ఎందుకు రావాలంటే అనే కార్యక్రమంపై సోమవారం ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఈ కార్యక్రమాన్ని కన్వీనర్‌లు బాధ్యతగా నిర్వహించాలని కోరారు. సీఎం జగన్ పాలనలో చేసిన అభివృద్ధిని తెలిపే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొర సావిత్రమ్మ, మండల సచివాలయ కన్వీనర్ సూర్యం, పార్టీ మండల అధ్యక్షుడు ప్రదీప్, ఏఎంసీ చైర్మన్ అర్జునుడు, పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

భూ సర్వే వేగవంతం చేయాలి

ఎల్.ఎన్.పేట: సమగ్ర భూ సర్వే వేగవంతం చేయాలని తహసీల్దార్ ఆర్.అప్పలరాజు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో వీఆర్వోలు, గ్రామ సచివాలయ సర్వేయర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మండలంలో 47 రెవెన్యూ గ్రామాలు ఉండగా వీటిలో 41 రెవెన్యూ గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తయిందన్నారు. మరో ఆరు రెవెన్యూ గ్రామాల్లో మాత్రమే సర్వే ఉందన్నారు. ఆ గ్రామాల్లోనూ వారం రోజుల్లో సర్వే పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే సర్వే పూర్తిచేసిన గ్రామాల్లో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేయటం, సరిహద్దు రాళ్లను పాతడం పూర్తయిందన్నారు. పొలాల్లో పంటలు ఉన్నందున కొన్ని గ్రామాల్లో సరిహద్దు రాళ్లను పాతలేకపోయామని సర్వే సిబ్బంది, వీఆర్వోలు తెలిపారు. కొతలు పూర్తయిన వెంటనే సరిహద్దు రాళ్లను పాతేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

మండల సర్వేయర్ రెడ్డి గవరయ్య, ఉప తహసీల్దార్ రషీద్ అహ్మద్, ఆర్‌ఐ గవరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల తొలగింపు

సారవకోట: మండలంలోని నౌతల జంక్షన్లో ప్రమాదకరంగా ఉన్న 33 కేవీ విద్యుత్ లైన్లను సోమవారం తొలగించారు. ఈ విద్యుత్ తీగలు రోడ్డుకు ఒకవైపు నుంచి మరోవైపు వెళ్తూ వేలాడుతూ ఉండేవి. దీనిపై నౌతల సర్పంచ్ పల్లి శ్రీహరి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మురళి.. విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారుర. తీగలను విద్యుత్ సిబ్బంది తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేశారు.

అన్నదాత ఆందోళన




జొన్నవలస వద్ద పొలంలో ఉన్న వరి ఓవులు

ఆమదాలవలస రూరల్: మండలంలో సోమవారం మబ్బులు వచ్చి కొన్ని గ్రామాల్లో వర్షం జల్లులు కురిశాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం వల్ల అన్నదాతలు కలవరపడుతున్నారు. వర్షాలు అధికంగా కురిస్తే చేతికి అంది వచ్చే పంట నీటపాలవుతుందని ఆందోళన చెందుతున్నారు. చాలా గ్రామాల్లో కోతలు కోసి పంట పనలపై ఉండగా, మరికొన్ని గ్రామాల్లో వరి కుప్పలు పెట్టి ఉండటంతో ఏం చేయాలో తెలియక కంగారు పడుతున్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస మండలం, పట్టణం, సరుబుజ్జిలి, పొందూరు, బూర్జ మండలాల్లో 24,574 హెక్టార్లలో వరి పంట సాగుచేశారు. ఎకరానికి ఈ ఏడాది 30 నుంచి 35 బస్తాలు వరకు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. వర్షాలు అధికంగా కురిస్తే తిండి గింజలు కూడా దక్కవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రామచంద్రాపురంలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట

పక్కాగా ఓటర్ల జాబితా



మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యం

జలుమూరు: నూతనంగా చేరిన ఓట్లుతోపాటు ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా బీఎల్‌ఓలు చూడాలని, అర్హత గల వారందరికీ ఓటు హక్కు కల్పించాలని తహసీల్దార్ బి.సత్యం అన్నారు. జలుమూరు తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సోమవారం సమావేశం నిర్వహించారు. డబుల్ ఎంట్రీలు ఉండకూడదన్నారు. శాశ్వతంగా వలస వెళ్లినవారివి, మృతి చెందిన వారి ఓట్లు తొలగించాన్నారు. బోగస్ ఓట్లపై వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి నిబంధనల ప్రకారం తొలగించాలన్నారు. ఎన్నికల డీటీ శరత్, సర్వేయర్ తిరుపతిరావు, ఆర్‌ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.